

గదిలో వెలుగుతోన్న ఎర్రలైటు రక్తాన్ని గుమ్మరిస్తోంది. ఆ గదిలో ఈజీచైర్లో కూర్చునున్న చిట్టిబాబు కళ్ళు రక్తాన్ని తాగితాగి వేసారిపోయి నట్టుగా వున్నాయి.

అతని ముందున్న టీపాయ్‌మీద ఓ ఖాళీచేసిన విస్కీసీసా వుంది. సీసాపైన అరిస్టోక్రాట్ విస్కీ అని రాసివుంది. దానిప్రక్కగా ఓపెన్ చేసివున్న మరో సీసాలో సహానికి పైగావున్న పసుపు పచ్చనిద్రవం అతని పెదవుల్ని చేరాలని ఆరాటపడుతోంది.

చేతిలో కాలిపోయిన సిగరెట్టుపీకను చిట్టిబాబు ఏష్‌ట్రేలో కుక్కేడు. ఓసారి ఏష్‌ట్రేవంక చూసేడు చిట్టిబాబు. మట్టి కొట్టుకుపోయి అసహ్యంగా, అగుపించింది ఏష్‌ట్రే.

చిట్టిబాబు మరో సిగరెట్టు వెలిగించేడు. గ్లాసులోకి సీసాలోని విస్కీని వంపుకొని పెదవుల దగ్గరగా తీసుకొన్నాడు గ్లాసుని.

చందు సోంబాబు